# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 291 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.08.02.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## తల్లికి వందనంపై చంద్రబాబు కీలక ప్రకటన




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ఏపీలో తల్లికి వందనం పథకం పై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం (స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు చొప్పున సాయం)పథకాన్ని అమలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఏప్రిల్లో మత్స్యకార భరోసా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. అన్నదాత సుఖీభవ విధివిధానాలపై చర్చించాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యత మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు.

## హన్మకొండ డిటిసీ ఇంట్లో ఐటీ సోదాలు?



**హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

హనుమకొండ డీటీసీ పుప్పల ఈరోజు ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయాన్ని మించి ఆస్తు లు ఉన్నాయని ఆరోపణ నేపథ్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే లెక్కకు మించిన ఆస్తులున్నట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడయినట్లు తెలిసింది. యాభై కోట్ల రూపాయల మేరకు పైగా ఆస్తులను శ్రీనివాస్ కూడబెట్టినట్లు ఏసీబీ విచారణలో వెల్లడయింది. బంధువుల ఇళ్లలో... హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల శ్రీనివాస్ బంధువుల ఇళ్లల్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. పక్క సమాచారంతో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులకు విస్తుపోయే విషయాలు తెలిసాయి. సోదాల సందర్భంగా నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ సీఎంపై ఎకనమిక్ ఫోరం(డబ్ల్యూ ఈ ఎఫ్) ప్రశంసల జల్లు!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రశంసలు కురిపించిందితెలంగాణ ఆర్థిక అభివృద్ధి విషయంలో ఆయన దార్శనికత అద్భుతమని పేర్కొంటూ ఓ లేఖ రాసింది. 'రాష్ట్ర అభివృద్ధికోసం మీ ప్రణాళికలు బాగున్నాయి. దావోస్ సదస్సులో మీరు కీలక భాగస్వామిగా వ్యవహరించారు. రైజింగ్ తెలంగాణ 2050 నినాదం ప్రత్యేకంగా నిలిచింది. 2047 కల్లా హైదరాబాద్ ను కాలుష్యంలో నెట్ జీరో చేయాలన్న మీ సంకల్పం ప్రశంసనీయం'అని కొనియాడింది.

## విజన్-2047కు సహకరించండిచంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ఏపీ స్వర్ణాంధ్ర విజన్ 2047కు సహకరించాలని నీతిఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీని చంద్రబాబు కోరారు. అమరావతిలో ఆయనతో భేటీ అయ్యారు. 'రాష్ట్రంలో ఏటా 15 శాతం వృద్ధి సాధించి 2047 కల్లా 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి అందరూ చేరుకునేలా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అత్యుత్తమ పాలసీలు అమలు చేస్తున్నాం. నీతి ఆయోగ్ మద్దతు ఉంటే ఇంకాస్త ముందుకెళ్తాం. 2047కల్లా ఏపీ.ని మోడల్ స్టేట్గా మార్చవచ్చు' అని పేర్కొన్నారు.

## హీరో సోన్ సూద్ కు అరెస్ట్ వారెంట్ జారీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ప్రముఖ నటుడు సోను సూ ద్, కు బిగ్ షాక్ ఇచ్చింది పంజాబ్ లోని లూథియాన కోర్టు, ఈ మేరకు సోన్ సూద్ ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది, మోసం కేసులో వాంగ్మూలం ఇచ్చేందుకు హాజరుకాక పోవడంతో బాలీవుడ్ ప్రముఖ నటుడు సోనూ సూద్‌పై పంజాబ్ లోని లుథియానా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. కేసు వివరాల్లోకి వెళితే.. మోహిత్‌శర్మ అనే వ్యక్తి రిజికా కాయిన్ పేరుతో తనతో రూ. 10 లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేశాడని లుథియానాకు చెందిన న్యాయవాది రాజేశ్‌ఖన్నా కోర్టులో కేసు వేశారు. ఈ కేసులో ఆయన సోనూ సూద్‌ను సాక్షిగా పేర్కొన్నారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం సోనూ సూద్‌కు పలుమార్లు సమన్లు పంపినా ఆయన హాజరు కాలేదు. దీంతో అతడిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాలంటూ... లుథియానా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ రమన్‌ప్రీత్ కౌర్ నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేశారు.

## లోన్లు తీసుకున్న వారికి గుడ్‌న్యూస్ వడ్డీరేట్లు తగ్గించిన ఆర్బీఐ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ముంబై ఆర్బీఐ శుభవార్త తెలిపింది. కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను సవరించడంతో లోన్లు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. వడ్డీ రేట్లు తగ్గడంతో దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు.

సామాన్య ప్రజలకు ఊరట..

రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. 6.50 శాతం ఉన్న రెపో రేటును 6.25 శాతానికి తగ్గించామన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సమావేశంలోనే వడ్డీ రేట్లను తగ్గించడం గమనార్హం. గడిచిన ఐదేళ్లలో తొలిసారి రెపో రేటును తగ్గించడంతో సామాన్య ప్రజలకు ఊరట కలిగింది. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచింది.

రెపో రేట్ల తగ్గింపుపై సమర్థన

లోన్లపై ఈఎంఐ తగ్గించాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉంది. ఆర్బీఐ ఎంపీసీపై కూడా చాలా ఒత్తిడి ఉంది. గత కొన్ని సమావేశాల్లో ఎంపీసీలోని కొందరు సభ్యులు రెపో రేట్ల తగ్గింపును సమర్థించారు. కానీ ఎక్కువ మంది సభ్యులు మాత్రం రెపో రేటును మార్చకుండా అలాగే ఉంచాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా వడ్డీ రేట్లు తగ్గించాలని ఆర్బీఐపై ఒత్తిడి పెంచింది. అయితే సంజయ్ మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెపో రేటులో సవరణలు చేస్తారని చాలామంది భావించినట్లుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు..

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు.. టికెట్ ధర రూ. 99 (నాలుగు వారాలు)మాత్రమే!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ఈటీవో మోటార్స్‌తో కలిసి ఈవీ బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చిన ఫ్లిక్స్ బస్ ఇండియా బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ విజయవాడ-విశాఖ మధ్య కూడా త్వరలోనే అందుబాటులోకి విద్యుత్తు బస్సులు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ఇది శుభవార్తే. కేవలం 99 రూపాయలతో సౌకర్యవంతంగా హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకోవచ్చు. ఈ రెండు నగరాల మధ్య ఈవీ (విద్యుత్తు వాహనాలు) బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ బస్సులను నిన్న బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటీవో మోటార్స్ సీఎండో వైఎస్ రాజీవ్, ఫ్లిక్స్ బస్ ఇండియా ఎండీ సూర్య ఖురానా మాట్లాడుతూ.. మూడు నాలుగు వారాల తర్వాత హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం విజయవాడ-విశాఖపట్నం మధ్య ఈవీ బస్సు సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. సేవలు ప్రారంభమైన తర్వాత నాలుగు వారాల పాటు హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం రూ. 99తో ప్రయాణించవచ్చని వివరించారు. అన్ని ప్రభుత్వ పథకాలు ఈ బస్సుల్లో వర్తిస్తాయని, 5 గంటల్లోనే గమ్యస్థానం చేరుకోవచ్చన్నవారు. ఈ బస్సుల్లో 49 మంది ప్రయాణించవచ్చని, రానున్న రోజుల్లో స్లీపర్ కోచ్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు వాహనాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు.

## క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే: సీఎం రేవంత్‌రెడ్డి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



ఢిల్లీ: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "క్యాబినెట్‌లో ఎవరుండాలనే విషయంలో పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం. నేను ఎవరి పేర్లు ప్రతిపాదించలేదు. పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం పరిధిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడమే నా లక్ష్యం. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? నా పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు" అని అన్నారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఈసీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




ఢిల్లీ: రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగాస్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని,కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేదికచ్చితంగాతెలుస్తుందని ఆయన అన్నారు.ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒకబూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

# పొగాకు నియంత్రణ కార్యక్రమం





**నివాస్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి..**

నారాయణఖేడు.మండలం./తురాకపల్లి గ్రామం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం భాగంగా ర్యాలీ మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తురకపల్లి నందు పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం అని -జిల్లా పొగాకు విద్యార్థులతో ప్రతిని చేయించారు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని , ప్రతి ఒక్కరూ పొగాకు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని ఉపయోగించరాదన్నారు. వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్ నోటి క్యాన్సర్, శ్వాస కోస, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉ ందన్నారు . బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్ లను వేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమని తెలిపారు. ఈ చర్యకు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధిస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూరకపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. హరిని.వేణుగోపాల్. రాణి .ఉపాధ్యాయులువిద్యార్ధి విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజాసేవలో పసుపులేటి వినోద్




నివాస్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లా మీ జీవితంలో గుర్తుండిపోయే రోజుల్లో వృద్ధులకి అనాథలకి మతిస్థిమితం లేని వారికి వికలాంగులకు ఒక అన్నం పెట్టండం రాజకీయ నాయకులు కి పదవి ఉంటేనే చుట్టూ జనాలు,గౌరవం లేదంటే ఎవ్వరూ పక్కన కనిపించరు అదే సమాజ సేవ లో ఉన్న వారు కి రిటైర్మెంట్ ఉండదు సేవలో ఉన్నవారు కి సేవ విలువ తెలిసిన ప్రతి ఒక్కరూ గౌరవము ఇస్తారు సేవ ఒక ఎమోషన్ ఒక బాధ్యత ఒక పాషన్.. ఆపదలో వున్నా వాళ్ళకి నాకు కలిగినంతా చేయూత అందించడమే నా యెక్క ప్రథమ కర్తవ్యం పసుపులేటి వినోద్ పేర్కొన్నారు

# ఖమ్మం ఎంపీ కార్యాలయానికి విచ్చేసిన లలితా జ్యువెలరీ అధినేత

**నూతన షోరూం ప్రారంభోత్సవానికి ఆహ్వానం**

**స్వాగతం పలికిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్**





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం: ప్రఖ్యాత లలితా జ్యువెలరీ అధినేత డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఎంపీ గారు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్.. కిరణ్ కుమార్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. వైరా రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన షోరూం ప్రారంభోత్సవం.. ఈనెల 8వ తేదీన ఉండగా.. ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# బోనకల్ మండలంలో పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ట్రాక్టర్ బోల్తా ఘటనలో మరణించిన మృతురాలి కుటుంబానికి, క్షతగాత్రులకు పరామర్శ......**






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బోనకల్ లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గార్డెన్స్ నందు జరుగుతున్న గుద్దూరి వెంకట్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం ఇటీవలే ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో మరణించిన మృతురాలి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి క్షతగాత్రులను అందరినీ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, సభ్యులు ఉమ్మినేని కృష్ణ, అమరవాది సత్యనారాయణ రెడ్డి, పైడిపల్లి కిషోర్, దేవరపల్లి అనంతరెడ్డి, మందడపు తిరుమలరావు, భూక్యా సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు, చిలకా వెంకటేశ్వర్లు, కన్నీటి సురేష్, బోయినపల్లి మురళీ, తోటకూర వెంకటేశ్వర్లు, బాగం నాగేశ్వరరావు, బంధం తిరుపతిరావు, గొడుగు కృష్ణ, వట్టికూటి సైదులు, నరోత్తమరెడ్డి, గాలి కృష్ణ, బీరెల్లి కృష్ణ, వాసు, సంద్ర వెంకట్రావు, కృష్ణ, ఉపేంద్ర, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.....

# రోడ్డు ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



వాకిటి మధు నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతరాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు మక్తల్ బస్టాండ్ బొందలకుంట. క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసినా సూచిక బోర్డులు స్పీడ్ బెకర్స్ భారీ గేట్స్ ఏర్పాటు పనులను శుక్రవారం పరిశీలి0చారు వాహనా దారులు ర్యాస్ డ్రైవింగ్ చెయ్యరాదని తప్పనిసరిగా ఎలిమెంట్ సీటు బెల్ట్. పెట్టుకోవాలి అని సూచించారు

# వెలిమెల గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర -ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు: ఫిబ్రవరి 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ -సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన "కాట దంపతులు





**అమీన్ పూర్: ఫిబ్రవరి 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ బి సుధాకర్ యాదవ్ కు , డైరెక్టర్స్ అరుణ దేవి, నిమ్మలదండు శ్రీలత, ఆశ లక్ష్మణ్, చెన్నపల్లి చంద్రశేఖర్, గోక మైపాల్ రెడ్డి, కుమ్మరి మహేష్ కుమార్, కుంచం ఎల్లయ్య, అల్వర్తి మల్లేష్, తొర్తి లక్ష్మీకాంత్ రావు, బోయిని పెద్దులు, జనుముల శ్రీనివాస్, దీపక్ గౌడ్, గొల్ల మల్లేష్ గార్లకు శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్.




# విద్యార్థుల అభ్యాసన స్థాయిలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్ లు దృష్టి సారించాలి**

**10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం, ఫిబ్రవరి - 07: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్గించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చూడరని అన్నారు. మనమంతా దృఢ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి



వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నా మన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరిక్షలు రాసేందుకు కృషి చేయాలని, ల విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన విరాళాల సేకరణ పత్రాల ఆవిష్కరణ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 వివేకానంద విరాళాల సేకరణ పత్రాలను ఆవిష్కరించిన నేరడగం సిద్ధలింగేశ్వర మహస్వామి మక్తల్ కేంద్రములో వివేకానంద విగ్రహం స్థాపించడం అందరికీ ఆదర్శనీయం విగ్రహ ప్రతిష్ఠకు తనవంతుగా ఆర్థిక సహకారం అందించి ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని కోరిన స్వామిజీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ తెలిపారు. వివేకానంద విగ్రహ ఏర్పాటుకై చాలా మంది శ్రేయోభిలాషులు విగ్రహ దాతలుగా ముందుకు వచ్చినప్పటికీ మక్తల్ పట్టణ పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులందరీ భాగస్వామ్యంతోనే విగ్రహ ఏర్పాటు జరగాలనే భావనతో అందరి సహకారంతోనే విగ్రహ ఏర్పాటు చేయాలని సంఘపరివార సభ్యులందరూ కలిసి నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరంసంఘ పరివార క్షేత్రాల సభ్యులు అంతా కలిసి నేరడగం మఠం సందర్శించి సిద్ధలింగేశ్వర స్వామి చేతుల మీదుగా వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన విరాళల సేకరణ పత్రాలు విడుదల చేశారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆధ్యాత్మిక, సేవ భావనలలో మక్తల్ ప్రాంతం చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నదని అలాంటి ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం లేదన్న వెలితి ఉండేదని అలాంటిది ఆ స్వామి విగ్రహ ప్రతిష్టాపన విరాళాల సేకరణ కార్యక్రమం తమ చేతుల మీదుగా ప్రారంభం చేయించడం నిజంగా ఆనందంగా ఉందని అన్నారు. ఈ



అవకాశాన్ని తనకు కల్పించిన ఏబీవీపీ వారిని సంఘ పరివార క్షేత్రాల సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో యువత ఎన్నో పెడు దారులు పడుతూ తమ జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారని స్వామి వివేకానంద జీవితాన్ని వారి బోధనలను ఆదర్శంగా తీసుకున్నట్లయితే సామాజికంగా వ్యక్తిగతంగా కూడా చాలా ఉపయోగకరమైన జీవితం గడపవచ్చని సూచించారు. దేశ విదేశాలకు భారతదేశ కీర్తిని ప్రసరింప చేసిన స్వామి వివేకానంద విగ్రహ నిర్మాణానికి తన వంతుగా కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామని మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు అందరూ కూడా విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏబీవీపీ సభ్యులు స్వామి వారిని సత్కరించి వివేకానంద చరిత్ర పుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో సంఘ పరివార క్షేత్రాల సభ్యులు కావలి వెంకటేష్ , చంద్ర శేఖర్ , అంజనేయ రెడ్డి , కుర్మయ్య , కాంత్ కుమార్ , వినయ్ , శరణ్ , సందీప్ , నాని,రాహుల్,మూర్తి,రాజేష్,అక్షయ్ నేరడగం గ్రామస్తులు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ మం ఐలాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

ఐలాపూర్?లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులతో సమావేశమైన రంగనాథ్. హైడ్రా కమిషనర్, సుప్రీంకోర్టు న్యాయవాది ముఖీమ్ మధ్య వాగ్వాదం. ఐలాపూర్ భూములపై సుప్రీంకోర్టులో కేసు ఉండగా.. మీరెలా వస్తారంటూ హైడ్రా కమిషనర్?ను ప్రశ్నించిన లాయర్ ముఖీమ్. మీరు చెప్పేది చెప్పండి ఓవరాక్షన్ చేయొద్దంటూ లాయర్?పై హైడ్రా కమిషనర్ ఫైర్. అమాయకులను రెచ్చగొట్టి లాభం పొందాలని చూస్తే ఊరుకోబోమని రంగనాథ్ వార్నింగ్.. న్యాయవాది ముఖీమ్?కు




నచ్చజెప్పడానికి పోలీసులు ప్రయత్నించగా వాగ్వాదం..

# చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా ఆసుపత్రికి తనిఖీ

**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

చెన్నూరు నియోజకవర్గ పరిధిలో డయేరియా వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో చెన్నూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఈరోజు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, వివేక్ అన్నారు. శుక్రవారం సామాజిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులను పరిశీ లించారు. ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేరోగులకు సరైన సౌకర్యాలతోపాటు వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. రోగులను పరామర్శించి వారి బాగోగులు తెలుసుకున్నారు

# ఈరోజు మన కురుమ కుల చరిత్రలో ఒక చారిత్రకమైన రోజు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎన్నో దశబ్దాల కాలం నాటి మన ఆకాంక్షలను, కలలను నెరవేర్చడంలో భాగంగా ఈరోజు మన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి , అదేవిధంగా పిఎసిఎస్ చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ మన గొల్ల, కురుమల ఆశాజ్యోతి దొంగల రమేష్ మరియు ఇతర కులాల పెద్దలు, గ్రామ ప్రజల అందరి సమక్షంలో మన బీరయ్య స్వామి పునర్నిర్మాణంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగడం ఎంతో సంతోషదాయకమైన పరిణామం .రేపు రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కూడా ఐక్యంగా ముందుకెళ్తూ గుడి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని , ఆ బీరయ్య స్వామి ఆశీస్సులు మీ అందరిపై ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ,ఈరోజు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.. మొగిలిచర్ల కురుమ సంఘం కమిటీ

# జిల్లాబిసి పొలిటికల్ జెఎసి ఆత్మకూర్ మండల కమిటీ ఎన్నిక



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మండల అధ్యక్షునిగా తెలుగు సురేందర్ ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శిగా అక్కల మల్లేష్ గౌడ్ బిసి పొలిటికల్ జెఎసి ఆత్మకూరు మండల అధ్యక్షునిగా అరేపల్లి గ్రామానికి చెందిన తెలుగు సురేందర్ ని, మండల ప్రధాన కార్యదర్శిగా పిన్నంచర్ల గ్రామానికి చెందిన అక్కల మల్లేష్ గౌడ్ ని రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నియమించారు. ఈమేరకు శుక్రవారం ఆత్మకూరు ఆర్ / బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. మాపై నమ్మకముంచి మండల బాధ్యతలు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాకీర్, వహీద్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, తాటిపాముల మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏంది గురూ సమాజం ఇలా ఉంది

**ఖమ్మం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7**

పతియే ప్రత్యక్ష దైవం,కుటుంబం ఒక దేవాలయం అని ప్రతిరోజు నిష్టగా పూజలు చేసే భార్యలు కొందరైతే. వివాహేతర సంబంధం తో కట్టుకున్న భర్తలనే స్కెచ్ మీద స్కెచ్ వేసి పోలీసులే నివ్వరపోయేలా ఖతం చేస్తున్నారు కొందరు భార్యలు ఇక ప్రియుడే ముద్దు భర్త వద్దు అని కొందరు భర్తను వదిలేసి ప్రియుడి దగ్గరికి వచ్చేస్తున్నారు కొందరు భార్యలు భర్త ను వదిలి వచ్చిన ఈమె ప్రియుడు.నాకు నువ్వు వద్దు అను మొహం చాటేసాడు తెలంగాణ ఖమ్మం ప్రియుడు కోసం ఓ మహిళ తన భర్తకు విడాకులిచ్చింది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం మండాలపాడుకి చెందిన గోపీచంద్ తాను 7 ఏళ్లుగా ప్రేమించుకున్నామని, కొద్ది రోజుల క్రితం తనకు వేరే వ్యక్తితో వివాహమైందని బాధితురాలు తెలిపింది. భర్తను వదిలేసి తన వద్దకు రావాలని గోపిచంద్ వేధించడంతో భర్తకు విడాకులు



ఇచ్చినట్లు వెల్లడించింది. తీరా వచ్చిన తరువాత ప్రియుడు ముఖం చాటేయడంతో అతని ఇంటి ముందు నిరసన చేపట్టింది.

# ట్రాన్స్ జెండర్ ను ప్రేమించిన యువకుడి అనుమానాస్పద మృతి

జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7 జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం చింతల పేటలో ఘటన. నవీన్ (25) అనే యువకుడు రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య... కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మృతి. యువకుడి తొడలపై కాలిన గాయాలు ఉండటంతో పలు అనుమానాలు. పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ

హాస్పిటల్ కి మృతదేహం తరలింపు. గత కొన్ని నెలలుగా ట్రాన్స్ జెండర్ తో ప్రేమలో ఉన్నట్టు చెప్తున్న కుటుంబ సభ్యులు ట్రాన్స్ జెండర్ కి సంబంధించిన కమ్యూనిటీ వాళ్ళే యువకుడి మృతికి కారణమని అనుమానం వ్యక్తం చేస్తున్న మృతుడి బంధువులు. ట్రాన్స్ జెండర్ తో మృతుడు నవీన్ ఆర్థిక లావాదేవీలు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది



# శరవేగంగా పార్కుల అభివృద్ధికి చర్యలు : కలెక్టర్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం : పట్టణంలో శరవేగంగా పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రధాన పార్కులో జరుగుతున్న పార్క్ అభివద్ధి పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్కులో అభివృద్ధి పనులకు డిజైన్ చేసిన డ్రాయింగ్‌ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పట్టణ ప్రజలను, ముఖ్యంగా పిల్లలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు అవసరమైన ప్రదేశాలు ఏమీ లేకపోవడంతో ఆలోచన చేసి పట్టణంలోని దాతల సహకారంతో భీమవరంలోని అన్ని పార్కులనూ దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా హౌసింగ్ బోర్డులోని ప్రధాన పార్కును ఇప్పటికే రూ.10 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ రీ మోడలింగ్, స్ట్రక్చర్స్ ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అలాగే రూ.20 లక్షల విలువైన పనులు చేపట్టాల్సి ఉందని, ప్రధానాకర్షణగా నటరాజ విగ్రహం, రెండు గజిబాలు ఏర్పాటు చేయడానికి డిజైన్‌లో పొందుపర్చడం జరిగిందని వీటికి సుమారు మరో రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ ఖర్చవుతోందని తెలిపారు. ఈ పార్కు అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిధులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ముక్తల్ నియోజకవర్గంలో తాసిల్దార్ కార్యాలయంలో 168 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు

# రేపు.. జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గారి పర్యటన



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం: లోక్ సభ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారు జిల్లాలో శనివారం పర్యటించనున్నారు.


తొలుత.. నగరంలోని వైరా రోడ్ లో లలిత జ్యువెలరీ ని సందర్శిస్తారు.

అనంతరం జిల్లాలో పలు శుభకార్యాలకు, ప్రైవేటు కార్యక్రమాలకు వెళతారు.

సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుంటారు.

సాయంత్రం 6:30 గంటలకు రఘునాథపాలెం లోని శారద నగర్ లో వీవీసీ పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకకు హాజరవుతారు. ఈ మేరకు ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.


# అంగన్వాడి టీచర్ల ఆవేదన మాకు న్యాయం చేయాలి




నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7

అంగన్వాడి టీచర్ల ఆవేదన ఇటీవల ఆత్మహత్య ప్రయత్నం చేసిన సిడిపిఓ డి ధనలక్ష్మి ద్రమేడం, ఒక విషయంలో అంగన్వాడి స్కూల్ల వ్యవహారంలో అద్దె అంగన్వాడి భవనాలు అసలు లేవని వాటి అద్దె చెల్లించె విషయంలో ఇబ్బందులు పడుతున్న. అంగన్వాడి టీచర్లు. అసలు అద్దె భవనాలు లేవని కానీ గవర్నమెంట్ దగ్గర నుంచి అద్దెలు వసూలు చేస్తున్నారని సిడిపిఓ ధనలక్ష్మి మేడం, అంటున్నారు . వివరాల్లోకి వెళ్తే రంగరాజపురం . పరిశకగుడెం. బొదాపురం . ఏదిరా . . శాంతినగర్. ఇవన్నీ కూడా అద్దె భవనాలు వీటికి కంపల్సరిగా అద్ద చెల్లించవలసి వస్తుంది. కానీ సిడిపిఓ ధనలక్ష్మి మేడం మీరు అందరూ కూడా గవర్నమెంట్ బిల్డింగ్ లో ఉంటూ రెంట్ పైసలు మాయం చేస్తున్నారు అని ఆరోపణలు చేస్తున్నారు దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాను . తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల. మేము మానసికంగా బాధపడుతున్నాము . దీనిని పరిశీలించి. సంబంధిత అధికారులు మాకు న్యాయం చేయాలని అంగన్వాడి టీచర్లు కోరుకుంటున్నాము

# పల్లా శ్రీనివాసరావు సమక్షంలో స్టీల్ టి ఎన్ టి యు సి యూనియన్ లో చేరిన ఉక్కు కార్మికులు



గాజువాక,నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7

ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ ఉక్కును కాపాడుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉక్కుకు 11440 కోట్లను ప్యాకేజీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ టిఎన్టియుసి ని బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు తెలియజేశారు ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు 500 కోట్ల 1140 కోట్ల ఆర్థిక సహాయం అందించి 11440 కోట్ల రూపాయలను ప్యాకేజీ ప్రకటించి రాష్ట్రంలో ఉన్న గనులు రెన్యువల్ చేయించి కాంట్రాక్ట్ కార్మికులను తొలగించకుండా ఆపించి పవర్ బిల్లు, వాటర్ బిల్లుకు వెసులుబాటు కలిపించి అన్ని విధాల ఆదుకున్నామని అన్నారు ప్లాంట్లో టి ఎన్ టి యు సి యూనియన్ బలోపేతానికి కార్మిక వర్గం కదలి రావాలని పిలుపునిస్తూ ఇకపై విశాఖ ఉక్కులో ఒక్కటే టి ఎన్ టి యు సి ఉందని తెలియజేస్తూ విశాఖ ఉక్కు లో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ఉద్యోగులందరూ టిఎన్టియుసిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు స్టీల్ టీ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనువాసు రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు స్టీల్ టి ఎన్ టి యు సి అధ్యక్షులు గుమ్మడి నరేంద్ర కుమార్ ఉపాధ్యక్షులు పెద్దాడ సోమినాయుడు, కొల్లి శివ నాగేశ్వరరావు, మండవ రఘుప్రసాద్ నూతనంగా చేరిన ఎన్ లక్ష్మణరావు, ఎన్ రాంబాబు పప్పల రాజేష్, కె రాజు, ఎస్ రవి ఎం జగదీష్, ఎన్ సత్యారావు జే శ్రీనువాసరావు, కె రాజబాబు పాల్గొని తెలుగుదేశం పార్టీ కండువా మెడలో వేసుకున్నారు.

# వైసిపి మాజీ ఎంపీ ఎంవీవీ ఆస్తులు సీజ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7

విశాఖపట్నం వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆస్తులను ఈడీ జప్తు చేసింది. వైజాగ్లోని రూ.44.74 కోట్ల విలువైన హయగ్రీవ ఆస్తులు అటాచ్ చేసింది. కాగా వృద్ధులు, అనాథలకు సేవ చేసేందుకు కేటాయించిన హయగ్రీవ భూములను ఆయన దుర్వినియోగం చేసినట్లు ఈడీ గతంలో తేల్చింది. ప్లాట్లుగా విభజించి వేర్వేరు వ్యక్తులకు తప్పుడు పత్రాలతో విక్రయించినట్లు గుర్తించింది.

# తెలంగాణలోని పాఠశాలలో వాటర్ బెల్?



రాజన్న జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి7

వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యం లో మొట్టమొదటి సారిగా ఒడిశా రాష్ట్ర విద్యాశాఖ అన్ని పాఠశాలలో ఇకపై వాటర్ బెల్ కూడా ఉండా లని ఒడిశా విద్యాశాఖ నిర్ణయించింది, విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం పాఠశాల సమయములో మూడుసార్లు వాటర్ బెల్ మోగాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా తెలంగాణలో కూడా విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆ స్కూల్ హెడ్ మాస్టర్ సహా స్టాఫ్ అంతా కలిసి పిల్లలకు వాటర్ బెల్ ఉండాలని,ఈ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల బడిలో నీటి గంటలు వినిపించే సాంప్రదాయానికి ఆ స్కూల్ శ్రీకారం చుట్టింది. అనారోగ్య సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఉపాధ్యాయులు. సాధా రణంగా ఉపాధ్యాయులు వచ్చామాపాఠాలు చెప్పామా వెళ్లామా అన్నట్టు ఉంటారు. కానీ ఇక్కడ ఉపాధ్యాయులు మాత్రం అలా కాదు. విద్యాతో పాటు వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాటర్ తాగ కపోతే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలుసు. అందుకే అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందు కు వాటర్ తాగిస్తున్నారు. పిల్లలు ఇంట్లో కంటే ఎక్కువ సమయం స్కూల్లో గడుపుతుంటారు. అందుకే వారితో ఎక్కువ వాటర్ తాగించాలనే ఉద్దేశంతో స్కూల్లో వాటర్ బెల్ పెట్టారు. ప్రతీ విద్యార్థి ఇంటి నుంచి స్కూలుకి వచ్చి తిరిగి ఇంటికి చేరే వరకు కనీసం 1 లీటర్ నీరు తాగాలని రూల్ పెట్టారు. అందుకు అవసరమైన చొరవ తీసుకుంటూ కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రోజుకు రెండు సార్లు వాటర్ బెల్స్ మోగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సమయంలో తరగతి గదుల్లో ఉన్న విద్యార్థు లంతా కూడా పాఠశాల ఆవరణలోకి వచ్చి నీటిని తాగాల్సి ఉంటుంది. వీరితో పాటు స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా నీరు తాగుతున్నారు

# జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన దిశగా అడుగులు

**గ్రామంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రించేందుకు చేతి సంచులు పంపిణీ**

**జెడి ఫౌండేషన్ మరియు కోరమండల్ కర్మాగారం సేవలకు హర్షించిన గ్రామ ప్రజలు**



గాజువాక, నివాస్ న్యూస్

ఫిబ్రవరి 7 గాజువాక నియోజకవర్గం మింది గ్రామంలో జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ కర్మాగారం సహకారంతో హబీబ్ మసీద్ వద్ద శుక్రవారం కార్యక్రమం చేపట్టారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగం వల్ల అనర్థాలను ప్రజలకు అర్థం అయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ముందుగా మసీదుకు వచ్చిన ముస్లిం సోదరులకు క్లాత్ సంచులు పంపిణీ చేపట్టారు. మసీద్ ఉప అధ్యక్షులు జేబీ నూర్ అహ్మద్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ వలన నోరులేని పశువులు మరియు భూగర్భంలో ఆ ప్లాస్టిక్ అంతర్లీనం అయ్యేందుకు ఎక్కువ పడుతుందని ఫలితంగా భూగర్భ జలాలు కలుషితమవు తున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ ని నిర్మూలించినాడే కాలుష్యం నుంచి మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను బ్యాన్ చేద్దామని ప్రత్యన్నమయ్య మార్గాలుగా క్లాత్ తయారుచేసిన సంచులను ఉపయోగిద్దామని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ షాహిబుద్దీన్, ట్రెజరర్ ఎస్ ఏ భాష, ఇమామ్ హాజ్ ఎండి ముజాహిద్, ఆదిల్ మరియు గ్రూప్ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

**పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి**

**నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలి**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**





మంగపేటనివాస్.న్యూస్.ఫిబ్రవరి7

శుక్రవారం రోజు మంగపేట మండల కేంద్రము లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. దనసరి. సీతక్క ఈ సందర్భంగా మంత్రి.సీతక్క మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క. అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కన్నాయిగూడెం బ్యాంకు నిర్మాణం చెయ్యాలని కలెక్టర్ ను కలిసిన బీజేపీ నేతలు జాడి రామరాజు నేత




ములుగు కన్నాయిగూడెం నివాస్

న్యూస్ ఫిబ్రవరి 7 కన్నాయిగూడెం ఫిబ్రవరి 7 శుక్రవారం రోజున కన్నాయిగూడెం బీజేపీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలకేంద్రంలో బ్యాంక్ నిర్మాణం చేసి రైతులకు సేవలు అందేవిదంగా చూడాలని కలువడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజునేత మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలం లో బ్యాంకు లేక పోవడం వలన ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు అదేవిదంగా గతం లో 1992ముందు కన్నాయిగూడెం లో ఉన్నా బ్యాంక్ ను భద్రత కారణం తో ఏటూరునాగారం మండలకేంద్రానికి తరలించి నాటి నుండి నేటి వరకు కన్నాయిగూడెం మండలప్రజలకు బ్యాంకు సేవలు అందిస్తున్నారాని అన్నారు కానీ కన్నాయిగూడెం మండలప్రజలు 40కిలోమీటర్లు నుండి వస్తే ఏటూరునాగారం బ్రాంచి లో నెట్వర్క్ లేకుండ ఉంటే 15రోజులు బ్యాంకు చుట్టూ తిరగడం వలన అనేక ఇబ్బందులకు గురివుతున్నారు కాబట్టి కన్నాయిగూడెం మండలకేంద్రం బ్యాంకు నిర్మాణం ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు రైతులకు అందేవిదంగా చూడాలని సబ్ కలెక్టర్ మహేందర్ జి కీ మెమో రెండం ఇవ్వడం జరిగింది సబ్ కలెక్టర్ సాను కులాంగాస్పందించి కన్నాయిగూడెం మండలం లో త్వరలోనే బ్యాంకు సేవలు అందేవిదంగా చూస్తామని చూస్తామని హామీయిచ్చారని అన్నారు ఈ సమావేశం లో మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా అధ్యక్షురాలు పానుగంటి సంగీత యువమోర్చా అధ్యక్షులు జనగాం ఆనంద్ పాల్గొన్నారు

# నేడు ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయంలో విచారణకు హాజరుకానున్న ఆర్జీవీ.

ఒంగోల్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7

మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో గత నవంబర్‌లో వర్మపై కేసు నమోదు. కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ తీసుకున్న రాంగోపాల్?వర్మ. పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించిన కోర్టు. గతంలో పలుసార్లు పోలీసుల విచారణకు డుమ్మా కొట్టిన వర్మ. తాజాగా ఇవాళ విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చిన పోలీసులు. విచారణకు వస్తానని పోలీసులకు సమాచారం ఇచ్చిన ఆర్జీవీ



# గ్రామస్తులతో సమాలోచనలు చేసిన మండల స్థాయి అధికారుల బృందం

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ప్రభుత్వ పథకం అయినా,ప్రజా సంక్షేమం అయినా మరే ఇతర సమాజ హితం కోరేది ఏదైనా పేదరికానికి అర్హులైన, సంక్షేమంతో సమగ్రాభివృద్ధి చెందే వారికే ఉపయోగకరంగా ఉండాలి.ప్రభుత్వ లక్ష్యం కూడా అదే.ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేసే ముందు చూపు ఉన్న అధికారులు తోనే అది సాధ్యం. ప్రజా సంక్షేమమే లక్ష్యంతో పనిచేసే అధికారులు ఎక్కడైతే పని చేస్తారో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అనడంతో సందేహామే లేదు. అదీ ఎవరైతే నిజమైన పేదలు ఉన్నారో వారి కోసం పనిచేసిన అధికారులు సైతం చరిత్రలో స్థానం దక్కించుకుంటారు.అలాంటివారిలో ఆర్.ఎస్ శంకరన్ ఒకరు.ఆ మహనీయుల అడుగుజాడల్లో నే ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఐటీడీఏ పీఓ బి.రాహూల్ లు పయనించడం తో ఎవరైతే నిజమైన పేద లో వారికి న్యాయం జరుగుతుంది. ఇదంతా ఎందుకు చెప్పాల్సిన అవసరం వచ్చింది అంటే సమాజంలో ఏ వర్గం అయితే అట్టడుగున ఉందో వారి సమగ్రాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతూ వారి శ్రేయస్సు కోసం ముందు చూపుతో అడుగులు వేస్తున్న ఐటీడీఏ పీఓ రాహుల్ ప్రస్తుతం సమాజంలో అత్యంత బలహీనంగా ఉన్న కొండ రెడ్ల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తూ వాటిని ఆచరణలో పెడుతున్నారు. అందులో భాగంగా ఈ నియోజక వర్గంలో పీవీ టీజీ( పర్టికులర్ లీ వలనేబుల్ ట్రైబల్ గ్రూప్) లుగా ఉన్న అత్యంత అడుగున ఉన్న "కొండ రెడ్ల" విద్యాభివృద్ధికి నడుంబిగించారు. అశ్వారావుపేట నియోజక వర్గంలో దమ్మపేట మండలం పూచి కుంట, అశ్వారావుపేట మండలం పాత రెడ్డిగూడెం పంచాయితీ లో రెడ్డిగూడెం,బండారు గుంపు,నడిమి రెడ్డిగూడెం,తిరుములకుంట,గాండ్లగూడెం, గోగులపుడి గ్రామాల్లో కొండ రెడ్లు కుటుంబాలు ఉన్నాయి.

ఏ సమాజం సమగ్ర అభివృద్ధి చెందినా చదువుతో నే అని ఆశించిన పీఓ రాహుల్ ఈ పిల్లలు కోసం ప్రత్యేకంగా ప్రాథమిక గురుకుల ఆశ్రమ పాఠశాలను స్థాపించాలని నిర్ణయించారు. ఇందులో 70 శాతం కొండ రెడ్ల పిల్లలకు,30 శాతం ఇతర గిరిజన సమూహాలు పిల్లలకు రిజర్వేషన్ కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించి ఆ సామాజిక వర్గాన్ని తీర్చిదిద్దాలనే ఆలోచనలకు కార్యరూపం



దాల్చుతుంది. అందుకోసం నియోజక వర్గం లోని అశ్వారావుపేట మండలం పాతరెడ్డిగూడెం లో కొండ రెడ్లు పిల్లలు కోసమే ప్రత్యేక గురుకుల ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలు అంచనా వేయడానికి మండల స్థాయి అధికారులు ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం డీఈఈ బాపనయ్య,ఏఈ బీఎస్వీ ప్రసాద్,ఎం.డీ.ఓ ప్రవీణ్ కుమార్,ఎంపీఈవో సోయం ప్రసాద్ రావు,ఎం.ఈ.ఓ పి.ప్రసాద్ రావు,కార్యదర్శి సబిత ల బృందం పాతరెడ్డిగూడెం గ్రామం సందర్శించారు.అక్కడి గ్రామ పెద్దలు తో సమాలోచనలు చేసారు.పాఠశాల ఏర్పాటుకు గ్రామస్తులు స్థలం సైతం సేకరించడానికి సుముఖత వ్యక్తం చేసారు. ఇదే విషయాన్ని నివేదిక రూపంలో అధికారులు బృందం పీఓ రాహుల్ కు అందజేసారు. దీంతో నియోజక వర్గం లో కొండ రెడ్ల కోసమే మరో నూతన గురుకుల ఆశ్రమ పాఠశాల ఏర్పాటు కానుంది. ఇప్పటికే మండలంలో గిరిజన సంక్షేమశాఖ,బీసీ సంక్షేమశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ,సాంఘీక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మొత్తం 14 వసతి గృహ,గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో 2171 మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కొండ రెడ్ల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోయే మరో నూతన పాఠశాల నియోజక వర్గంలో మరో కలికితురాయి కాబోతుంది అనడంలో సందేహం లేదు.

# వీళ్ళిద్దరూ గురుశిష్యులు గా

రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 7

ఈ చిత్రంలో ఎస్ ఐగా యూనిఫాంలో ఉన్న యువతి పేరు జబీనాబేగం. పక్కన నిలబడింది అదే స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లాల్యానాయక్. ఇందులో ప్రత్యేకత ఏముంది అనుకుంటున్నారా? వీళ్లిద్దరూ గురుశిష్యులు కావడం, ఆయన వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థిని ఎస్సైగా.. తాను కానిస్టేబుల్ గా పనిచేసే స్టేషన్ కి రావడం ఇందులో ప్రత్యేకత. ఇద్దరూ పేదరికం అనే అడ్డంకులను దాటుకుని ఆయా స్థానాలకు చేరుకోవడం మరింత ప్రత్యేకం. వికారాబాద్ జిల్లా పరిగి మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన ప్రభావత్ లాల్యానాయక్ నిరుపేద కుటుంబం. తండ్రి నాలుగో తరగతిలో పరిగిలోని ప్రభుత్వ వసతి గృహంలో చేర్పించడంతో అక్కడే ఉంటూ ఇంటర్ పూర్తిచేశారు. తర్వాత పాల్వంచలో డిగ్రీ పూర్తిచేసిన ఆయన..ఎంఏ, బీఎడ్ పూర్తిచేసి పరిగిలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా చేరారు. కొవిడ్ సమయంలో కళాశాల మూతపడటంతో ఉపాధి కోల్పోయారు. పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై..2020లో కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీసుస్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. లాల్యానాయక్ లెక్చరర్ గా పనిచేస్తున్న సమయంలో నిరుపేద కుటుంబ నేపథ్యం ఉన్న అదే జిల్లాలోని మక్తా వెంకటాపూర్ గ్రామానికి చెందిన జబీనాబేగం ఇంటర్ లో చేరారు. చదువులో చురుగ్గా ఉండటంతో లాల్యానాయక్ ఆమెను ప్రోత్సహించారు. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు తల్లిదండ్రులు ఆమెకు




వివాహం జరిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకుని.. వారితో మాట్లాడి రద్దు చేయించారు. ఇంటర్ తోపాటు డిగ్రీ చదివేవరకు అండగా నిలిచారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకూ చేదోడుగా ఉన్నారు. గురువు ప్రోత్సాహానికి స్వయం కృషిని జోడించిన జబీనాబేగం 2024లో ఎస్సై పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని ఎస్సైగా (ప్రొబేషన్) మొయినాబాద్ పోలీసుస్టేషన్ లో పోస్టింగ్ పొందారు. తన శిష్యురాలు బుధవారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించేందుకు వస్తున్నట్లు తెలుసుకున్న లాల్యానాయక్..జబీనాబేగంకు ప్రధాన ద్వారం వద్ద సెల్యూట్ చేసి స్వాగతం పలికారు.

# అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్‌లో పర్యటించిన రంగనాథ్

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులను కొందరు భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటామని, అదే సమయంలో కోర్టు పరిధిలో ఉన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రంగనాథ్ ఈరోజు అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్‌లో గల రాజగోపాల్ నగర్‌లో పర్యటించారు. తమ ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారంటూ రాజగోపాల్ నగర్ ప్లాట్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఐలాపూర్‌లో పర్యటించిన రంగనాథ్ బాధితుల సమస్యలను విన్నారు. రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. రంగనాథ్ బాధితుల సమస్యలు వింటున్న సమయంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకున్నారు. న్యాయవాది ముఖీం, 'మీకు తెలుగు వచ్చా' అని హైడ్రా కమిషనర్‌ను అడిగారు.

కోర్టు పరిధిలో ఉన్న దానిని చూసేందుకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా ఓవర్ యాక్షన్ చేయవద్దని న్యాయవాదిని రంగనాథ్ హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది. రాజగోపాల్ నగర్‌లో 40 ఏళ్ల క్రితం ప్లాట్లు కొనుగోలు చేశామని, కానీ కొంతమంది వచ్చి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ప్రజావాణిలో



హైడ్రాకు ఫిర్యాదు చేశారని రంగనాథ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను ముందు పెట్టి ముఖీం అనే న్యాయవాది దీనిని కబ్జా చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయన్నారు. కానీ 1980లలో ప్లాట్లు కొన్న వారిలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలు, పేదవారు ఉన్నారని రంగనాథ్ వెల్లడించారు. కరోనా సమయంలో తాము కట్టుకున్న ఇళ్లను కూలగొట్టారని బాధితులు ఆరోపించారని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి వాస్తవాలు తెలుసుకోవడానికి తాము ఇక్కడకు వచ్చామన్నారు.

# జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు చొరబాటుదారులు మృతి

పూంచ్: నివాస్ న్యూస్ ప్రతినిధి

జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు(ఎల్‌వోసీ) వద్ద ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ జిల్లాలోని క్రిష్ణఘాటి సెక్టార్‌లో జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో ఏడుగురు చొరబాటుదారులు హతమయ్యారు. మృతి చెందిన వారిలో ముగ్గురు పాకిస్తాన్ ఆర్మీ జవాన్లే కావడం గమనార్హం. పాకిస్తాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 4 అర్ధరాత్రి సరిహద్దు ద్వారా భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. వీరిని అడ్డుకోవడానికి భారత సైన్యం కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు మృతి చెందారు. దీంతో ఫిబ్రవరి5వ తేదీన కాశ్మీర్ లిబరేషన్ డేగా పాకిస్తాన్ జరుపుకుంది.



ఈ నేపథ్యంలో అదే రోజు పాక్ ఆర్మీకి చెందిన జవాన్లు భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించడం పట్ల సైన్యం అప్రమత్తమై వారి ప్రయత్నాన్ని అడ్డుకుంది. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో వరుస ఘటనల్లో పలువురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు కాల్చి చంపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో పలువురు జవాన్లు కూడా గాయపడ్డారు.

# అక్రమ హోర్డింగ్‌లను తొలగించిన హైడ్రా అధికారులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు అక్రమ హోర్డింగులను తొలగించారు. బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగులను మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా తొలగించింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 17 హోర్డింగ్‌లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగి వాటిని తొలగించింది. అక్రమ హోర్డింగ్‌లపై చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, నిర్మాణ రంగ




వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను అక్రమంగా డంప్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తున్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సీజ్ చేశాయి.

# అమెరికాలో ఆత్మహత్య చేసుకున్న తెలుగు విద్యార్థి

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే విద్యార్థి న్యూయార్క్ లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. సాయి ఆత్మహత్యతో అతని మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు తెలియదు. సాయి ఫోన్ లాక్ చేసి ఉండటంతో కుటుంబ సభ్యులకు ఎలా తెలియజేయాలో తెలియక మీడియాకు సమాచారం అందించారు. సాయికుమార్ రెడ్డి ఓ వైపు చదువుకుంటూనే మరోవైపు పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నాడు. అతడి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. పార్ట్ టైమ్ జాబ్ చేసే వారి పరిస్థితి దయనీయంగా మారింది. పార్ట్ టైమ్ జాబ్స్ లేకపోవడం ఎడ్యుకేషన్ లోన్ చెల్లించాల్సి రావడంతో తెలుగు విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడికి తట్టుకోలేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు.



# 400 మంది తొలగించిన ఇన్ఫోసిస్!

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ భారీ లేఆఫ్ ను చేపట్టింది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్ లో దాదాపు 400 మంది ట్రైనీలకు ఉద్వాసన పలికింది. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్టు సమాచారం. ఫ్రెషర్ల నియామకం విషయంలో ఇన్ఫోసిస్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. దీంతో, గత ఏడాది ఫ్రెషర్లను విధుల్లోకి తీసుకుంది. 2024లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై ఇన్ఫోసిస్ వేటు వేసినట్టు సమాచారం. వేటు వేసిన వారిలో 400 మందికి టెర్మినేషన్ లెటర్లు ఇచ్చింది. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారు. ట్రైనీలను బ్యాచ్ ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్టు జాతీయ మీడియా కథనాలు చెపుతున్నాయి. అయితే, ఈ లేఆఫ్స్ పై ఇన్ఫోసిస్ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ నేపథ్యంలో ఓ ట్రైనీ మాట్లాడుతూ తాము ఫెయిల్ కావాలనే ఉద్దేశంతోనే ఎవాల్యుయేషన్ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా అన్యాయమని చెప్పారు. 2022-




23 నియామక ప్రక్రియలో భాగంగా 2 వేల మంది ఫ్రెషర్లను క్యాంపస్ సెలెక్షన్ల ద్వారా ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు వీరిని ఎంపిక చేస్తూ ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వీరంతా2022 బ్యాచ్ ఉత్తీర్ణులు.అయితే వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఇన్ఫోసిస్ ఆలస్యం చేస్తూ వచ్చింది. దీంతో, ఇన్ఫీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. కార్మిక శాఖ వద్ద కూడా ఫిర్యాదు నమోదయింది.ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్ లో వీరిని ఉద్యోగాల్లోకి తీసుకుంది. వీరిలో సగం మందిని ఇప్పుడు వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి.

# అక్రమ వలసదారుల పై అమెరికా అమానుషాన్ని ఖండిస్తున్నాం

నివాస్ న్యూస్ ప్రతినిధి

భువనగిరి : అక్రమ వలసదారులను ఏదేశ చట్టమైన అంగీకరించదు కానీ వలస దారులను తిరిగి ఆయాదేశాలకు పంపే విధానం తీవ్ర అభ్యంతకరంగా ఉన్నదన్నారు. భారత వలస దారులను సరుకులు సరఫరా చేసే యుద్ధ విమానాల్లో కుక్కి తీసుకరావడం అమానుష మైనది అని దీన్ని ఖండిస్తున్నాం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం వారు సిపిఎం జిల్లా కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. అమెరికాలో వలస దారులుగా ఉన్న భారతీయులను కాళ్ళు చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లగా పంపించడం ఘోరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయి, కానీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ యుద్ధ నేరస్తుల్లగా వలస వాసుల పట్ల వ్యవహరించడం ఖండిస్తున్నాము. ప్రధాని మోడీ



అనుసరించిన ఆర్థిక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్ల గత్యంతరం లేక భారత మేదోసంపత్తి వలస వెళ్తుందన్నారు. దీనికి ప్రధాన కారణం భారత నిరుద్యోగ రేటు రోజు రోజుకు పెరగటమే అని భారతీయ వలస దారులను గౌరవంగా తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలి అని వారు అన్నారు.

# చెట్ల నరికివేతలో అసలు దొంగలు ఎవరు..?

## చెట్లు నరికిన వారిపై ఫిర్యాదు చేశామంటున్న ఎన్ఎస్పి జెఇఇ

## కేసు నమోదు చేయని పోలీసులు

## ట్రాక్టరను ఎలా తప్పించారు.

## కేసులేకుండా అధికార పార్టీ నేతల ఒత్తిడి



ముప్పాళ్ళ, నివాస్ న్యూస్ ప్రతినిధి మండల పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయానికి కూత వేటు దూరంలో కాలువ కట్టపై అక్రమంగా చెట్ల నరికివేత పై పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని ఎన్ఎస్ పి అధికారులు తెలిపారు. అయితే ఆ ఫిర్యాదు పై స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా కేసు నమోదులో పోలీసులు తాత్సారం చేస్తున్నారు. అసలు ఈ కథలో దొంగలు ఎవరు.. చెట్లను నరికినవా రా.. కేసు నమోదు కాకుండా అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారులా.?అని స్థానికులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఎస్ కె భాషా అనే వ్యక్తి పై ఎన్ఎస్ పి జేఇ ఇ.. ఫిర్యాదు చేశామని చెప్తుండగా.. పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదొ.. అంతు పట్టని " రాజకీయంగా " మారింది. కాలువ కట్టపై నుండి ముందుగానే ట్రాక్టర్ ను పంపించి వేశారు.కొన్ని దుంగలను కూడా తీసుకెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వరుసగా ఐదు రోజులు నుండి రాత్రి వేళలో ట్రాక్టరు పై నరసరావుపేట అడితీ కి మొద్దులను తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారములో ఎన్ఎస్పి అధికారులకు తెలియకుండా ఏం జరగదని విమర్శలు ఉన్నాయి. ఈ చెట్లను నరికి వేసిన సదరు వ్యక్తులు తరచూ ఇదే పనిగా వ్యవహరిస్తున్నారని కఠిన చర్యలు తీసుకోకపోతే ఇదే పరిస్థితి కొనసాగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డివి రాఘవులు నామినేషన్

ఏలూరునివాస్ న్యూస్ ప్రతినిధి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవులు (డివి.రాఘవులు) నామినేషన్ కార్యక్రమం భారీ ర్యాలీతో అట్టహాసంగా సాగింది. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్ నుండి వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, కార్మిక, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలొచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వికి అభ్యర్థి డివి.రాఘవులు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2007 నుంచి పిడిఎఫ్ అభ్యర్థులుగా గెలుపొందిన వారు నీతి, నిజాయతీకి నిదర్శనంగా నిలిచారన్నారు. ముఖ్యఅతిథి శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే శక్తి పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. డివి.రాఘవులు 40 సంవత్సరాలుగా యుటిఎఫ్‌లో వివిధ స్థాయిల్లో పని చేసి



ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఎన్నికకు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉందని, ఈ 20 రోజులు 24 గంటలు పని చేయాలని కోరారు. కూటమి అభ్యర్థికి రాజకీయ, కుల, ధన, బలాలు ఉన్నాయని, మన పిడిఎఫ్ అభ్యర్థికి ప్రజాబలం, కార్యకర్తల బలం, సంఘాల బలం ఉందని తెలిపారు. సోషల్ మీడియాను ఉపయోగించుకుని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డివి.రాఘవులు విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పాలకులు ప్రజల జీవితాలు ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారని విమర్శించారు. పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నించి ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం కోసం కృషి చేసే రాఘవులును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్సి బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. శాసనసభలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సమస్యలపై అడిగేవారే లేరని, ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఎటువంటి ఉద్యమం చేసినా రాజకీయాలతో సంబంధం లేకుండా పిడిఎఫ్ ఎంఎల్సిలు సహకరించేవారని గుర్తు చేశారు. ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, బి.బలరాం మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు అంటే అంటే ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థులకే ఓట్లు వేస్తారని, ప్రస్తుతం ఆ సీటు కోసం సంబంధం లేని వారు పోటీ చేస్తున్నారని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుని రాజకీయ పార్టీలవారు లాక్కోవాలని చూస్తున్నారని అన్నారు. దీన్ని తిప్పికొట్టి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు కె.ఉమామహేశ్వరరావు, పి.చంద్రశేఖర్, ఎస్.బాలాజీ, జ్యోతిబసు, శ్రీదేవి, అరుణకుమారి, రవికుమార్, ముస్తఫా ఆలీ, విజయరామరాజు, రామభద్రం, జయకర్, షరీఫ్, నరేష్, డిఎన్‌విడి.ప్రసాద్, ఎ.రవి, ఎస్ఎన్.రమేష్, జి.రవికిషోర్, బేబీరాణి, జెఎన్‌వి.గోపాలన్, అరుణ్‌కుమార్, ఐవి.సుధాకర్, కె.రాజారామ్మోహన్‌రారు, ఆర్.లింగరాజు పాల్గొన్నారు.

# విజయగౌరి నామినేషన్

గ్రేటర్ విశాఖ .నివాస్ న్యూస్ ప్రతినిధి విశాఖ కలెక్టరేట్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోరెడ్ల విజయగౌరి నామినేషన్ దాఖలు కార్యక్రమం విశాఖలో గురువారం అట్టహాసంగా సాగింది. ముందుగా ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి తరలివచ్చిన యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆమె విశాఖ నగరంలోని సరస్వతి పార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. లీలామహల్ జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా ఈ ర్యాలీ సాగింది. జగదాంబ థియేటర్‌కు ఎదురుగా ఉన్న తెన్నేటి విశ్వనాథం విగ్రహానికి విజయగౌరి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి మరలా మహారాణిపేట, కెజిహెచ్ మీదుగా కలెక్టరేట్ వరకూ ర్యాలీ కొనసాగింది. అక్కడ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాలకులు విద్యారంగాన్ని నాశనం చేసే సంస్కరణలను అవలంబిస్తున్నారని తెలిపారు. విద్యారంగ పరిరక్షణకు విజయగౌరి గెలుపు అవసరమన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ రానున్న 20 రోజులూ ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించుకునే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలన్నారు. విజయగౌరి నామినేషన్ ర్యాలీలో అధికంగా మహిళలు పాల్గొన్నారని, పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి కీ వెళ్తుంటే మహిళలంతా పిడిఎఫ్‌కే తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని చెబుతున్నారని, ఇదంతా చాలా ఉత్సాహం కలిగిస్తోందని అన్నారు. గతంలో అప్రంటీస్ రద్దుపై యుటిఎఫ్ పోరాడినప్పుడు నాటి ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు జాడ లేకుండా పోయాడన్నారు. జగన్



తెచ్చిన 117 జిఒకు వ్యతిరేకంగా విజయవాడలో వేల సంఖ్యలో టీచర్లంతా పోరాడినప్పుడు ఎంఎల్సిగా ఉన్న పాకలపాటి రఘువర్మ పత్తాలేకుండా పోయాడని తెలిపారు. అందుకే టీచర్లంతా పిడిఎఫ్ అభ్యర్థులపై నమ్మకంతో ఉన్నారని ఉద్ఘాటించారు. విద్యారంగ పరిరక్షణ కోసం ఉత్తరాంధ్రలో పోరాడిన చరిత్ర కోరెడ్ల విజయగౌరిదని, ఆమె కుటుంబానికి ఉద్యమ నేపథ్యం ఉందని గుర్తుచేశారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజయగౌరి పోరాట ప్రస్థానాన్ని తెలిపారు. ఆమె విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ బొబ్బిలి బిడ్డ, సమస్యలపై ప్రశ్నించే గొంతు అయిన విజయగౌరికి విజయం చేకూరేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎరుకల సేవా సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జగన్నాథం గౌరీ

కలికిరి (అన్నమయ్య) :నివాస్ న్యూస్ ప్రతినిధి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్గా కలిపి ఎస్టి కాలనీకి చెందిన జగన్నాథం గౌరీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆదేశాల మేరకు ఆదివాసీ ఎరుకల హక్కుల కొరకు మరియు అణగారిన ఎరుకల హక్కుల సాధన కొరకు మేము సైతం ముందు వరుసలో ఉంటామని మాతో కలిసి ప్రయాణం చేయడం కోసం అన్నమయ్య జిల్లా కలికిరి వాస్తవ్యులు కుమారి జగన్నాధం గౌరీ (మహిళా పోలీస్ )ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

# బ్లాక్‌లో బర్త్‌డే స్పెషల్ కవ్వింపు



టాలీవుడ్‌లో టెంపర్, బాహుబలి, కిక్ 2 సినిమాల్లో ప్రత్యేక పాటల్లో కనిపించిన కెనడియన్ ముద్దుగుమ్మ నోరా ఫతేహి బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకు పోతుంది టాలీవుడ్‌లో టెంపర్, బాహుబలి, కిక్ 2 సినిమాల్లో ప్రత్యేక పాటల్లో కనిపించిన కెనడియన్ ముద్దుగుమ్మ నోరా ఫతేహి బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకు పోతుంది. 2015లో బిగ్‌బాస్ షో లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. అదే సమయంలో ఒక డాన్స్ రియాల్టీ షోలోనూ పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. విదేశీయురాలు అయినా ఇండియాలో మంచి గుర్తింపు దక్కించుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు రావడం మొదలు అయ్యింది. డాన్సర్‌గా మంచి పేరు సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ నోరా ఫతేహికి ఎక్కువ శాతం డాన్స్ ప్రధానమైన పాత్రలు, ప్రత్యేక పాటల్లో అవకాశాలు వచ్చాయి.

బాలీవుడ్ చిత్రం సత్యమేవ జయతే సినిమాలో నటించడం ద్వారా హిందీ ప్రేక్షకులను మెప్పించింది. నటిగా ఫుల్ బిజీగా ఉండే నోరా ఫతేహి ఇటీవల ఒక పుకారుతో వార్తల్లో నిలిచింది. బంగీ జంప్ చేస్తూ ప్రమాదవశాత్తు లోయలో జారి పడిందంటూ పుకార్లు వచ్చాయి. ఆ ప్రమాదంలో నోరా ఫతేహీ చనిపోయిందని ఫేక్ వీడియోలు కొన్ని సోషల్ మీడియాలో హడావుడి చేశాయి. కొన్ని గంటల్లోనే నోరా ఫతేహీ టీం ఆ వార్తలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి ప్రమాదం జరగలేదని, పుకార్లను నమ్మవద్దంటూ క్లారిటీ ఇచ్చారు.


నేడు నోరా ఫతేహి పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉండే నోరా ఫతేహి ఈసారి బర్త్‌డే స్పెషల్‌గా అంతకు మించి అందమైన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ డ్రెస్‌లో చూపు తిప్పుకోనివ్వకుండా అందమైన ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు బర్త్‌డే బిహేవియర్ అంటూ తనకు తాను పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది. తన ఫాలోవర్స్‌కి ఈ ఫోటోలతో బర్త్‌డే కానుక ఇచ్చింది.ఈ మధ్య కాలంలో ఈమె వ్యక్తిగత విషయాల కారణంగా వార్తల్లో నిలిచింది. సినిమాలు కాస్త తగ్గినా సోషల్ మీడియాలో మాత్రం ఈమె జోరు తగ్గడం లేదు. దాదాపుగా 50 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న నోరా ఫతేహి ఏం పోస్ట్ చేసినా లక్షల్లో రెస్పాన్స్‌లు వస్తూ ఉంటాయి.

# 'భీమా' భాయ్ ప్లాన్ ఏంటి..?



గత ఏడాది భీమా, విశ్వం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన గోపీచంద్ ఈ ఏడాది ఇప్పటి వరకు కొత్త సినిమాలను అధికారికంగా ప్రకటించలేదు. గత దశాబ్ద కాలంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మ్యాచో హీరో గోపీచంద్ సైలెన్స్ మెయింటెన్ చేస్తున్నారు. గత ఏడాది భీమా, విశ్వం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన గోపీచంద్ ఈ ఏడాది ఇప్పటి వరకు కొత్త సినిమాలను అధికారికంగా ప్రకటించలేదు. ఆ మధ్య తన 'జిల్' చిత్ర దర్శకుడు రాధాకృష్ణతో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమాను రూపొందించి తీవ్రంగా నిరాశ పరచిన దర్శకుడు రాధాకృష్ణ మరో బ్యూటీఫుల్ స్టైలిష్ సినిమాను గోపీచంద్‌తో మీడియం బడ్జెట్‌లో తీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, యూవీ క్రియేషన్స్‌లో ఆ సినిమా ఉంటుందనే ప్రచారం జోరుగా సాగింది. ఇప్పటి వరకు ఆ సినిమా విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. గోపీచంద్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయాలని అనుకోవడం లేదు. ఏడాదికి ఒక్కటి చేసినా హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. అందుకే ఇప్పటి వరకు కొత్త సినిమాను పట్టాలెక్కించలేదు. రాధాకృష్ణ దర్శకత్వంలోనే కాకుండా మరో రెండు సినిమాలు సైతం చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా సంపత్ నంది దర్శకత్వంలో ఒక సినిమాను గోపీచంద్ చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. గతంలో వీరి కాంబోలో సీటీమార్ సినిమా వచ్చి పర్వాలేదు అనిపించుకుంది. కనుక మరోసారి వీరి కాంబో మూవీని పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయి.ప్రస్తుతం సంపత్ నంది చేస్తున్న సినిమా పూర్తి అయి విడుదల అయిన తర్వాత కొత్త సినిమా ప్రస్తావన ఉండే అవకాశం ఉంది. దానికి చాలా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. అయితే అప్పుడప్పుడు మాత్రం సినిమాకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. గోపీచంద్, సంపత్ నంది కాంబోలో మూవీ ఎప్పటి వరకు కార్యరూపం దాల్చనుంది అనేది క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. గోపీచంద్ మరో దర్శకుడితోనూ చర్చలు జరిపారనే వార్తలు వస్తున్నాయి. విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు దక్కించుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో గోపీచంద్ సినిమా ప్లాన్ చేస్తున్నారు. ఘాజి, అంతరిక్షం వంటి విభిన్న చిత్రాలను రూపొందించిన సంకల్ప్ రెడ్డి ఆ మధ్య గోపీచంద్‌కి ఒక పీరియాడిక్ డ్రామా కథను చెప్పాడని తెలుస్తోంది. ఈ మూడు సినిమాల కథల విషయంలోనూ గోపీచంద్ చాలా నమ్మకంగా ఉన్నారు. అందుకే మూడు సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. అయితే మొదట గోపీచంద్ మొదలు పెట్టబోతున్న సినిమా ఏది అనేది క్లారిటీ రావాల్సి ఉంది. రాధాకృష్ణ, సంకల్ప్ రెడ్డిలు ప్రస్తుతం సినిమాలు చేయకుండా స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా ఉన్నారు. కనుక వారిద్దరిలో ఒకరితో గోపీచంద్ తదుపరి సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది రెండు సినిమాలతో వచ్చిన గోపీచంద్ ఈ ఏడాది ఒక్క సినిమా అయినా విడుదల చేసేనా అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఫ్యాన్స్ వల్ల అరుదైన వ్యాధికి గురైన సిద్ధార్థ్!



కొంతమందికి ఆ క్రేజ్ తక్కువ కాలంలోనే వస్తే, మరికొంత మందికి మాత్రం ఎంత ప్రయత్నించినా అందని ద్రాక్ష లాగే మిగిలి పోతుంటుంది. ఎప్పుడూ ఏదో కాంట్రవర్సీ కామెంట్స్ తో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉంటాడు హీరో సిద్ధార్థ్. ఇండస్ట్రీలోకి వచ్చిన ఎవరైనా సరే మంచి ఫేమ్, క్రేజ్, ఫాలోయింగ్, గుర్తింపు కోసం పరితపిస్తుంటారు. కొంతమందికి ఆ క్రేజ్ తక్కువ కాలంలోనే వస్తే, మరికొంత మందికి మాత్రం ఎంత ప్రయత్నించినా అందని ద్రాక్ష లాగే మిగిలి పోతుంటుంది కానీ ఆ ఫాలోయింగ్ వల్ల తనకు పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్ అనే వ్యాధి వచ్చిందని సిద్ధార్థ్ ఆశ్చర్యకర కామెంట్స్ చేశాడు. ఈ వ్యాధి వల్ల తానెంతో ఇబ్బంది పడ్డానని, ఆ సమస్య నుంచి కోలుకోవడానికి తనకు ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాలు పట్టిందని సిద్ధార్థ్ వెల్లడించాడు. స్టార్ స్టేటస్ అందుకోవడానికి ఎంతో కష్టపడ్డానని చెప్పిన సిద్ధార్థ్ ఆ స్టేటస్ వచ్చాక ఆడియన్స్ వచ్చి తనతో మాట్లాడితే తెగ టెన్షన్ పడిపోయేవాడినని, నా స్టార్‌డమ్ ని నేనసలు ఎంజాయ్ చేయలేదని సిద్ధార్థ్ ఈ సందర్భంగా తెలిపాడు. అంత స్టార్‌డమ్ వచ్చినందుకు అందరికీ థాంక్‌ఫుల్ గా ఉండాలని అందరూ అనొచ్చు కానీ తన మానసిక పరిస్థితి అప్పుడు వేరేలా ఉందని సిద్ధార్థ్ ఈ సందర్భంగా వెల్లడించాడు. వాస్తవానికి స్టార్‌డమ్ వచ్చినప్పుడు ఎన్ని ఉన్నా అవన్నీ మర్చిపోయి కృతజ్ఞతగా ఉండాలని, తాను థాంక్ ఫుల్ గా ఉన్నప్పటికీ జనాల అటెన్షన్ తనకు అలవాటవడానికి చాలా టైమ్ పట్టిందని తనని తాను సమర్థించుకున్నాడు సిద్ధూ. అయితే తన భార్య అదితి రావు మాత్రం తనలా కాదని, చాలా డిఫరెంట్ గా ఉంటుందని ఆయన తెలిపాడు.

## నివాస్ న్యూస్ సినిమా

# తెలుగమ్మాయి ఐకానిక్ ఫోజ్



అలాంటి సమయంలో తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్‌గా మంచి అవకాశాలు దక్కించుకుంటుంది. ఇప్పటి వరకు పలువురు యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించిం తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్‌గా అవకాశాలు రావు, తెలుగు అమ్మాయిలు సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేయడం వృథా అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అలాంటి సమయంలో తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్‌గా మంచి అవకాశాలు దక్కించుకుంటుంది. ఇప్పటి వరకు పలువురు యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. అతి కొద్ది మంది తెలుగు అమ్మాయిలు మాత్రమే హీరోయిన్స్‌గా రాణిస్తున్న ఈ సమయంలో ముద్దుగుమ్మ ఈషా రెబ్బకి మంచి అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. 2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమాలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర అయినా ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కష్టపడింది. పేరు విభిన్నంగా ఉండి, తెలుగు అమ్మాయి కాకపోయి ఉండవచ్చు అని చాలా మంది అనుకున్నారు. ఇండస్ట్రీలో ఈషా రెబ్బా అంటే ఉత్తరాది అమ్మాయి అనే అభిప్రాయం ఉంది. అలా కొన్ని ఆఫర్లు ఈ అమ్మడు దక్కించుకుని ఉంటుంది అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి టాలీవుడ్‌లో మంచి ఆఫర్లను సొంతం చేసుకున్న ఈషా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మలకు ఏమాత్రం తగ్గకుండా, టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌తో సమానంగా అందంగా కనిపించే ఈషా రెబ్బ సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.